HHR17-1-2-TE

# యేసు యొక్క చివరి మాటలు: ప్రకటన గ్రంథము - కార్యక్రమం 2

**అనౌన్సర్a:** క్రైస్తవుల్లో దాదాపు సగంమంది యేసు క్రీస్తు తమ జీవితకాలంలోనే తిరిగి వస్తాడని నమ్ముతున్నారు. ప్రకటన గ్రంథంలో యేసు, క్రైస్తవ సంఘానికి భవిష్యత్తును గురించి చెప్పిన మాటలు వ్రాయబడినాయి. శ్రమల కాలంలో భూమిపైన జరిగే భయంకర సంఘటనలను, అంత్యక్రీస్తుకు, పాపులకు కలుగాబోయే సంఘటనలను గురించి హెచ్చరిస్తున్నాడు. హర్మగిద్దోను యుద్ధంలోను, రెండవ రాకడలోను, వెయ్యేండ్ల పరిపాలన కాలంలోను, అంత్యతీర్పులోను ఏమౌతుందో చెబుతూ నిత్య భవిష్యత్తులో ప్రజల కేంజరుగుతుందో వివరించాడు. ఈ ధారావహికలో, ప్రకటన గ్రంథంలోని సందేశాన్ని అర్థం చేసుకోడానికి సహాయకరంగా, ప్రకటనలోని ఒక్కొక్క అధ్యాయాన్ని మనం లోతుగా పరిశీలించబోతున్నాము.

మన అతిథులు డా. ఎడ్ హిండ్సన్, లిబర్టీ యూనివర్సిటీ యొక్క స్కూల్ ఆఫ్ రిలీజియన్స్ కు డీన్. మత విషయాలలో అనుభవమున్న పోఫసర్. నలబైకి మించిన పుస్తకాల్ని వ్రాసాడు.

డా. మార్క్ హిట్చ్ కాక్, డల్లాస్ థియోలాజికల్ సమినరీలో బైబిలు ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. బైబిలు ప్రవచనాల గురించి 30 పుస్తకాలను వ్రాసారు. ఫైత్ బైబిలు చర్చీలో సీనియరు పాస్టరుగా ఉన్నారు.

డా. రోన్ రోడేస్ కూడా డల్లాస్ సేమినరీలో ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. రేజనింగ్ ఫ్రం ద స్క్రిప్చర్స్ పరిచార్యలకు అధ్యక్షులుగా ఉన్నారు. ప్రవచనాలను గురించి 70 పుస్తకాలను వ్రాసారు. ఈ ప్రత్యేక జాన్ ఆంకర్ బర్గ్ షో లో మాతో యేకీభావించండి.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మా కార్యక్రమానికి స్వాగతం. నా పేరు జాన్ ఆంకర్ బర్గ్. ఈ కార్యక్రమాన్ని చూస్తున్నదుకు వందనములు. మీరిప్పుడు విన్నట్లుగా మన మధ్యనున్న ముగ్గురు అతిధులు, ప్రకటన గ్రంధాన్ని గురించి దాన్ని అందరు చదవాల్సిన అవసరం గురించి వివరిస్తారు. యేసు సంఘానికి చెప్పిన చివరి మాట లేమిటి? ఇదంతా ప్రకటన గ్రంధంలో ఉన్నది, మన మధ్య డా. ఎడ్ హిండ్సన్, డా. మార్క్ హిట్చ్ కాక్, డా. రోన్ రోడేస్ లు ఉన్నారు. మీరు వచ్చినందుకు సంతోషం. ఎడ్ గతవారం చర్చించుకున్న సంగతుల్ని మీరు క్లుప్తంగా చెప్పాలి. గత కార్యక్రమంను చూడని వారికోసం మొదటి అధ్యాయపు వివరాల్ని క్లుప్తంగా చెప్పండి.

**డా. ఎడ్ హిండ్సన్:** మంచిది, చనిపోయి, పునరుత్తానుడైన అరవై ఐదేళ్ళ తర్వాత క్రీస్తు, పత్మాసు దీవిలో యోహానుకు ప్రత్యక్షమవడంతో యోహాను మొదటి అధ్యాయం ప్రారంభమవుతున్నది. “నీవు ఒంటరి వాడవు కావు. ఈ దీవిలో నీవు ఒంటరిగా విడిచిపెట్టబడలేదు. నేనొక సంకల్పంతోటి నీ వద్దకు వచ్చాను. తోలు చుట్టను తీసుకో పెన్ను తీసుకో చరిత్రను మార్చే పుస్తకాన్ని రాద్దామని యేసు యోహానుతో చెప్పాడు. యేసు తన ప్రత్యక్షతను స్వయంగా యోహానుకు దయచేశాడు. యోహాను ఈ సంగతుల్ని పుస్తకంలో వ్రాసాడు. మొదటి అధ్యాయం ప్రకటన గ్రంధాన్ని మనకు పరిచయం చేస్తున్నట్లుంటుంది తర్వాత రెండు మూడు అధ్యాయాలలో ఏడు సంఘాలకు పత్రికలున్నాయి. మొదటి శతాబ్దంలో, ఆసియా మైనరులో ఉండిన ఏడు సంఘాలకు ఒక సందేశాన్ని అందిస్తూ యేసు, “మీరు ఎన్నో మంచి పనులను చేస్తున్నారు. వాటిలోనే కొనసాగండి. అదే సమయంలో మీరు కొన్ని చెడు కార్యాలను కూడా చేస్తున్నారు”. పశ్చాత్తాపంతో వాటిని మానండి అంటున్నాడు.

**ఆంకర్ బర్గ్:** దాన్ని చర్చిద్దాం. ఇప్పటికే రెండు సంఘాలను గురించి చర్చించాము. ఇప్పుడు పెర్గేము సంఘాన్ని గమనిద్దాము. ఇక్కడ కొన్ని తప్పులు జరుగుతున్నాయి. వాడియైన రెండంచుల ఖడ్గము

గలవాడు (యేసు) నీ క్రియలను నేనెరుగుదునని చెబుతున్నాడు. దీన్ని గతవారం చర్చించాం. ఐతే మళ్ళీ నేడు చర్చించబోతున్నాం క్రైస్తవులైన వారందరు సంఘాలతో క్రీస్తు వ్యవరిస్తున్న విధానాల గురించి తెలుసుకోవాలి. మొదటిది, ఆయన ప్రతీ ఆదివారం చర్చికి వస్తున్నాడు. రెండవది, ఆయనకు ప్రతీ సభ్యుడు చేసిన పనులన్నీ తెలుసు. నీవు చేసినదంతా తెలుసు.  నీ క్రియలను నీవు ఉన్న స్థలాన్ని నేనెరుగుదును అన్నాడు. నీ ఆలోచనలు కూడా ఆయనకు తెలుసు. సరేనా? ఈ సంఘంతో నీ క్రియల్ని, నీవున్న స్థలాన్ని నేనెరుగుదును అన్నాడు. సాతాను సింహాసనమున్నమున్న చోట నీవు కాపురముంటున్నావు అన్నాడు. ఇక్కడ సాతాను సంహాసనమంటే ఏమిటి?

**డా. రోస్ రోడేస్:**  ఇది రెండు అర్థాలను తెలుపుతున్నట్లున్నది. మొదటిగా ఆకాలంలో రోమను ప్రాజలందరూ, చక్రవర్తిని ఆరాధిస్తూ జేజేలు పలుక వలసివస్తుండేదనుకుంటాను. రోమనులందరు, సీజరే ప్రభువని స్తుతించాలనే ఆజ్ఞ అమలులో ఉండేది. సీజరు ప్రభువని చెప్పని వారు హింసించబడి చంపబడుతుండేవారు. ఐతే ద్యుపతి అనే పేరున్న దేవతకు కట్టబడిన పెద్ద బలిపీటమే సాతాను సింహాసనమని నేను తలుస్తున్నాను. ఇది అక్కడ పెద్ద అబద్ధ దేవత. ఐతే అక్కడి సంఘం కొన్ని మంచి పనులను చేసినా, వారు కొంత చెడుకు స్థానమిచ్చినట్లు  వాక్యం సూచిస్తున్నది. నీతి విషయములో సర్దుకు పోవడం మంచిది కాదని ఇది తెలుపుతున్నది.

**ఆంకర్ బర్గ్:** ఆయన చెప్పిన కొన్ని సంగతులను వినండి. నన్ను విశ్వసించి హతసాక్షియైన అంతిపయ కాలంలో కూడా మీరు నన్ను వదలలేదన్నాడు. మొదట, మంచి వాళ్ళను గురించి మాట్లాడుకుందాం. అంతిపయ ఎవరు?

**రోడేస్:** అపోస్తలుడు యోహాను, రోమను చక్రవర్తి డొమీసను పాలనా కాలంలో అంతిపయను, పెర్గముకు బిషపుగా అభిషేకించాడు అతణ్ణి పెద్ద ఇత్తడి పాత్రలో పెట్టి క్రింద మంటలు రగిలించగా మంటల వేడికి అతడు మరణించాడు. అక్షారాలా ఉండికి చనిపోయాడు. ఇది అతి క్రూరమైన మరణశిక్ష.

**ఆంకర్ బర్గ్:** ప్రజలు అప్పటి వరకు విశ్వాసంగానే ఉన్నారన్నాడు. ఐతే, యేసు ఆ మాట చెప్పిన తరువాత, పెర్గములో పరిస్థితి కొంచం మారినట్లుగా కనబడుతున్నది. నీపైన కొన్ని తప్పులను మోపాల్సి ఉన్నది. ఎందుకంటే బిలాము బోధను అనుసరించువారు నీలో ఉన్నారు. దేవునికి అబద్ధపు బోధ నచ్చదు. మోసకరమైన బోధను అసహ్యించుకుంటున్నాడు. ఐతే, బిలాము యేమని బోధించాడు?

**రోడేస్:** ఈ వాక్యం స్పష్టంగా చెబుతున్నది. నీ మీద కొన్ని తప్పిదములు మోపాల్సి ఉన్నది. విగ్రహాలకు బలిచ్చిన వాటిని తినేలా జారత్వం చేసేలా, ఇశ్రాయేలీయులకు ఉరి యొడ్డుమని బాలాకునకు నేర్పిన బిలాము బోధను అనుసరించువారు అనేకులు నీలో ఉన్నారని ఈ వాక్యం చెబుతున్నది. కనుక, ఇశ్రాయేలీయులు తమను వివాహమాడేలా మరలు కొలుపుమని ఇతడు మోయాబు స్త్రీలను పురికొల్పాడు. ఇది దేవుని చిత్తానికి వ్యతిరేకమైనది. ఇశ్రాయేలీయులిక్కడ పాపం చేస్తున్నారు.

**ఆంకర్ బర్గ్:** నికోలాయితుల బోధనుసరించువారు నీలో ఉన్నారు. అది నాకు అసహ్యమన్నాడు. ఇతని అబద్ధ బోధ తనకు అసహ్యమని చెప్పాడు. ఐతే, ఈ నికోలాయితులెవారు?

**రోడేస్:** ఈ నికోలాయితుల్ని గురించి పండితులు అనేక చర్యలు చేస్తుండగా వారిలో భిన్నాభి ప్రాయాలు మొదలయ్యాయి. నికోలాయితులు తమ బోధలో క్రైస్తవులకు నీతి విషయంలో అనేక మినహాయింపుల నిచ్చారని నేను తెలుస్తున్నాను. వీరు స్వర్ధపరత్వాన్ని సుఖభోగాలను ప్రోత్సహించారు. విచ్చలవిడిగా జీవించేవారు. హద్దులు లేని వ్యభిచారాన్ని కొనసాగించారు. కనుక ఈ భాగంలో ఉన్న రెండు బోధలు

లైంగికపరమైన అవినీతిని గురించి నొక్కి చెబుతున్నాయి. క్రైస్తవులమైన మనకిది నచ్చదు గాని వాక్యం ఈ మాటనే చెబుతున్నది. ఈ వ్యక్తులు యేసు క్రీస్తు కొరకు ఎంతో ధైర్యంగా నిలిచిన వారు. ఐనను నాకైతే అది సంఘానికి పెద్ద హెచ్చరికలా ఉన్నది.

**ఆంకర్ బర్గ్:** మార్క్, తుయతైర సంఘాన్ని పరిశీలిద్దాం. "నీ క్రియలను నీ ప్రేమను, విశ్వాసాన్ని, పరిచర్యను, సహనాన్ని నేనెరుగుదును. నీ మొదటి క్రియల కన్నా కడపటివి ఎక్కువైనది". అనగా మునుపటికంటే ఎక్కువగా మంచి పనుల్ని చేస్తున్నారు. కనుక వీరు చాల మంచి వాళ్ళలా గున్నారు. ఆ తర్వాత. "ఐనను, మీ మీద ఒక తప్పు మోపవలసి ఉన్నది. ప్రవక్త నని చెప్పుకోనుచున్న యెజెబెలను స్త్రీని నీవుండనిచ్చుచున్నావు. జారత్వం చేయుటకు, విగ్రహాలకు బలిచ్చిన వాటిని తినుటకు అది నా దాసులకు భోదిస్తూ వారిని మోసగిస్తున్నది" అన్నాడు. యెజెబెలు ఎవరు?

**డా. మార్క్ హిట్చ్ కాక్:** పాతనిబంధనలో యెజెబెలు, ఆహాబు రాజుకు భార్య అని వ్రాయబడింది. ఆమె ఫోనీషియా దేశపు రాణి. విగ్రహారాధికురాలు ఆమె వచ్చి ఇశ్రాయేలు దేశాన్ని చెడిపివేసింది, తన భర్తను చెడిపివేసింది. యెజెబెలు అనే పేరు నిజంగా ఈమె పేరో కాదో మనకు సరిగ్గా తలియదు గానీ, దీన్ని బట్టి ఆమె గుణాన్ని మనం ఊహించుకోగలము. నీమీద తప్పు ఒకటి మోపవలసి ఉన్నదంటూ యెజెబెలు అను స్త్రీని నీవు ఉండనిచ్చు చున్నావని వాక్యమన్నది. కనుక, యెజెబెలు యొక్క అబద్ద బోధలను అంగీకరిస్తున్న సంఘనాయకుల్ను హెచ్చరిస్తూ అతడు తుయతైర సంఘంలో నిజంగా ఉన్న సమస్య ఏమనగా అది ఓర్పుగల సంఘం. అబద్ద బోధలను సిద్ధాంతాలను సహిస్తూ ఉన్నది. అందరం సహనం చూపించాలిగాని, అబద్ద బోధల్ని తప్పుడు సిద్ధాంతాలను అంగీకరించకూడదు.

**ఆంకర్ బర్గ్:** ఎడ్, సార్దీసులోని సంఘానికి యేసు చెప్పిన మాటలను నిజంగా ఎంతో ఆసక్తి కరమైనది, "నీ క్రియల్ని నేనెరుగుదును. జీవిస్తున్నావనే పేరు మాత్ర ముంది. నేడు అనేక సంఘాలకు చాలా మంచి

సంఘాలనే పేరున్నది. ఔనా?” ఇది అలాంటి సంఘాల్లో ఒకటేమో! ఐతే, యేసు ‘నీవు మృతుడవేనన్నాడు’ ఎందుకలా అన్నాడు?

**హిండ్సన్:** ఇది నిజంగా ఆసక్తికరం, సార్దీసు ఆసియా మైనరుకు పురాతన రాజధాని. అది పాత నగరం. ఐతే, మొదటి శతాబ్దంలో నశించిపోతున్నది. అక్కడ ఉన్న సంఘం కూడా చనిపోతున్నది. మేము యేసును, బైబిలు బోధను అనుసరిస్తున్నామని చెప్పుకుంటూ, ఆత్మ పరంగా మృతతుల్యంగా ఉన్నటువంటి సంఘం. ఎవ్వరూ మారుమనస్సు పొంది క్రీస్తు వద్దకు రావడం లేదు. అక్కడ ఎలాంటి మార్పు లేదు. ఆ సంఘపు ఆత్మ జీవితం నశించిపోతున్నది. నేను వచ్చి నీ దీపస్తంభాన్ని తీసివేతునని హెచ్చరిస్తున్నాడు. సంఘం, నశించిపోయేందుకు అంగీకరిస్తాను. నన్ను నిజంగా ప్రేమించి, సేవించేవారికి సహాయపడతానని చెప్పాడు.

**ఆంకర్ బర్గ్:** సరే. తర్వాత త్వరగా ఫిలదెల్ఫియ సంఘం వద్దకు వెళదాం. ఆ సంఘం అభివృద్ధి చెందే అవకాశమున్నది. మార్క్. ఫిలదెల్ఫియ సంఘాన్ని యేసు క్రీస్తు ఇక్కడ మెచ్చుకుంటున్నాడు. “నీవు నా ఓర్పు విషయమైన వాక్యమును గైకొంటివి గనుక, భూనివాసులను. శోధించుటకు లోకమంతటి మీదికి రాబోవు శోధన కాలములో నేను నిన్ను కాపాడెదనని క్రీస్తు ఇక్కడ ఫిలదెల్ఫియా ప్రజలకు వాగ్దానం చేస్తున్నాడు”. లోకమంతటిమీదికి రాబోవు శిధనకాలములో నేను నిన్ను కాపాడెదనని యేసు క్రీస్తు వాగ్దానం చేస్తుండగా సంఘం పైకెత్తబడినప్పుడు విశ్వాసుల్ని శోధనలోంచి తప్పిస్తానని యేసు ఎందుకు చెబుతున్నాడు?

**హిట్చ్ కాక్:** చూడండి. దీన్ని మనం ఆ సందర్భాన్ని బట్టి పరిశీలిస్తే ఇది కేవలం ఫిలదెల్ఫియా సంఘానికివ్వబడిన వాగ్దానమని కొందరనవచ్చు. అంతే కాక, సంఘాలతో ఆత్మ చెబుతున్న మాట చెవిగలవాడు వినును గాక! అని యేసు అన్నాడు. కనుక, ఈ వాగ్దానం సంఘాలన్నిటికీ వర్తిస్తుంది. ఈ వాక్యభాగాన్ని సందర్భానుసారంగా చూస్తే, “భూనివాసుల్ని శోదించేందుకు, లోకమంతటి మీదికి రాబోయే

శోధన కాలంలో నేను నిన్ను కాపాడతానంటున్నాడు". ఇవే సంగతులు ప్రకటన గ్రంథం 6:18 అధ్యాయాలలో వ్రాయబడి ఉండటం గమనించగలం. లోకం మీదికి శోధన కాలం రాబోతున్నదని ఈ గ్రంథం చెబుతున్నది. దీన్నే మహా శ్రమలకాలమన్నాం.

యేసు ఇక్కడ చెప్పాడు, శిధనల్లో నిన్ను కాపాడతాననలేదు గాని శోధన కాలంలో నేను నిన్ను కాపాడెదను అన్నాడు. శోధన కాలంలో మనం కాపాడబడాలంటే ఆ సమయంలో మన మక్కడ ఉండకూడదు. వెంటనే తర్వాతి వచనంలో నేను త్వరగా వచ్చుచున్నానంటున్నాడు. కనుక, ఆయన రెండవ రాకడలో భూలోకానికి వచ్చి శోధనల్లోంచి మనల్ని తప్పించేందుకు అక్కడ నుండి మనల్ని తొలగిస్తాడు. ఎందుకంటే భూనివాసులను శోధించేందుకు, దేవుని ఎదురించి, తిరగబడుతున్న ప్రజలను శోదించడానికి ఇదే తగిన సమయమని చెబుతున్నాడు. కనుక, ఆ శోధన కాలం రావడానికి ముందు, ప్రభువు వచ్చి తన ప్రజలను తీసుకు వెళ్తాడని ఈ వచనం వివరిస్తున్నదనుకుంటాను. ఆయన కాలం నుండే మనల్ని తప్పిస్తాడు.

**ఆంకర్ బర్గ్:** ఔను. మన గత దారావాహికలో, సంఘం పైకెత్తబడటం, రెండవ రాకడలనేవి శోధన కాలం ద్వారా, వేరు చేయబడుతున్న రెండు వేర్వేరు సంఘటనలని చెప్పుకున్నాం. ప్రకటన గ్రంథంలో కనిపిస్తున్న ఈ సూచనల్ని లేక వాగ్దానాల్ని గురించి మనం తర్వాత కార్యక్రమాల్లో మరింత లోతుగా చర్చించబోతున్నాం. కనుక వీటి క్రింద మీరు గీత గీసి యుంటే మంచిది. రోన్, లవొదికియను నులువెచ్చని సంఘమన్నారు. చల్లగా నైనను, వెచ్చగా నైనను లేవు. అలా ఉంటె మేలు. చల్లగానైనను, వెచ్చగా నైనను ఉండక, నులువెచ్చగా ఉన్నందున నిన్ను నా నోటనుండి ఉమ్మివెతునన్నాడు. దీన్ని వివరించండి.

**రోడేస్:** ఇది మన కన్నుల్ని తెరిపిస్తుంది. యేసు మరల చెబుతున్నాడు, నీ క్రియలను నేనెరుగుదును. మీ సంఘంలో జరుగుతున్న పనుల్ని గురించి నాకు తెలుసు. నీవు నాకున్న దృష్టిలోంచి తప్పించుకోలేవు. నేను రహస్యాలనెరుగుదును, నాకు సమస్తం తెలుసంటున్నాడు. తర్వాత, నిన్ను నా నోట నుండి

ఉమ్మివేస్తున్నాననే మాట చాలా తీవ్రంగా ఉన్నది. యేసు, చాలా మృదువుగా, ప్రేమగా మాట్లాడుతాడని నేటి ప్రజలు తలుస్తున్నారు. ఐతే, యేసు కఠినంగా చెబుతున్నాడు. తీర్పును గురించి చెబుతున్నాడు. క్రమ శిక్షణ గురించి చెబుతున్నాడు. నులువెచ్చగా ఉంటె ఒప్పుకోడు.

ప్రకనున్న అనేక సంఘాలతో పోలిస్తూ యేసు క్రీస్తు కొన్ని ముఖ్యమైన సంగతులను వివరిస్తున్నాడు. ఉదాహరణకు, కొలస్సి, చల్లని నీటికి ప్రసిద్ధి పొందింది, చల్లని నీరు బాగుంటుంది. హైరోపోలిస్ వేడి నీటి ఊటలకు ప్రసిద్ధి. ఈ ఉష్ణజల చెలమలలో స్నానం చేసిన వారి ఆరోగ్యం మెరుగుపడుతుందనే వారు. ఐతే భూగర్భంలోని కాలువ ద్వారా ఉష్ణజలం దేవాలయంలోకి చేరేసరికి, ఆ వేడి నీరుకాస్తా నులువెచ్చని నీరుగా మారిపోయేది. ఆ నీరు పనికిరాదు. యేసు సంఘాన్ని ఆ నీటితో పొలుస్తున్నాడు. మీరు మారాలి మీరిదేవిధంగా ఉంటె నాకు పనికిరారని చెబుతున్నాడు.

**ఆంకర్ బర్గ్:** మంచిది ఇప్పుడొక విరామం తీసుకోబోతున్నాము. మనం ఏడు సంఘాల్ని గురించి చర్చిస్తున్నాం. తర్వాత యేసు భవిష్యత్తును సంఘాలకు చెబుతున్నాడు. మేము తిరిగి వచ్చిన తర్వాత ఆ సంగతుల్ని చర్చించుకుందాము. చూస్తూనే ఉండండి.

*****.

**ఆంకర్ బర్గ్:** మంచిది, మేము తిరిగివచ్చాము. ప్రకటన గ్రంధంలోని అంశాన్ని చర్చిస్తున్నాము. ఒక్కొక్క అధ్యాయంగా, మనం మొత్తం ప్రకటన గ్రంధాన్ని ఈ కార్యక్రమంలో చర్చిస్తున్నాము. డా. ఎడ్ హిండ్సన్, డా. మార్క్ హిట్చ్ కాక్, డా. రోన్ రోడేస్ వీటిని వివరిస్తున్నారు. ఎడ్ నాల్గవ అధ్యాయంలోకి వెళదాము. ఏడు సంఘాలకు యేసు చెప్పిన  సంగతుల చర్చను ముగించాము. దీని తర్వాత మరొక ముఖ్యమైన అంశమున్నది. ఇక్కడ మరొక సంగతి జరిగింది ఏం జరిగింది?

**హిండ్సన్:** నాలుగవ అధ్యాయం, తర్వాత నేను చూడగా పరలోకంలో ఒక తలుపు తెరువబడి యుండెను, బూరధ్వని స్వరాన్ని వింటిని. అది మొదటి అధ్యాయంలోని యేసు స్వరం. కనుక ఇక్కడ యేసు "భవిష్యత్తులో జరుగబోయే సంగతుల్ని నేను నేకు తెలుపుతున్నాను రమ్మని యేసు, యోహానును పిలుస్తున్నాడు". కనుక ఇప్పటి నుండి భవిష్యత్తులో జరిగే సంగతులపైనే ఈ గ్రంథం దృష్టి నిలుపబోతున్నది.

**ఆంకర్ బర్గ్:** సంఘంపైకెత్తబడటం ఇదేనని కొందరంటారు. ఇది కాదని మరికొందరంటున్నారు. నాలుగో అధ్యాయాన్ని బట్టి ఇది కాదని ఎలా చెప్పగలం.

**హిట్చ్ కాక్:** ఇక్కడ బూరధ్వని వినబడుతున్నది. యోహాను పరలోకానికి కొనిపోబడుతున్నాడు. కనుక ఇది సంఘంపైకెత్త బడటాన్ని సూచిస్తున్నదని చాలా మంది చెబుతున్నారు. ఐతే ఇక్కడ పరలోకానికి వెళ్తున్నది సంఘం కాదు, యోహాను వెళుతున్నాడు. ఐతే మనం యోహాను పరలోకానికి వెళ్లడాన్ని తీసుకుని, అది సంఘంపైకెత్తబడటాన్ని సూచిస్తున్నదని చెబితే, మనం వాక్యం చెబుతున్నదాన్ని దాటి వెళుతున్నామని నాకనిపిస్తున్నది.

**ఆంకర్ బర్గ్:** ఐతే, సంఘం పైకెత్తబడటం భవిష్యత్తులోనే జరుగుతుందని సూచించే ఇతర సాక్ష్యాధారాలు కూడా ఉన్నాయి వాటిని గురించి చెప్పండి.

**హిట్చ్ కాక్:** మంచిది, మనం గతంలో ప్రకటన గ్రంథం 3:10 లోని లోకం మీదికి రాబోయే శోధనకాలంలో దేవుడు మనల్ని కాపాడతాడనే వచనం గురించి చర్చించుకున్నాము. అంతేకాక 'సంఘం' అనే పదం ప్రకటన గ్రంథంలో 20 సార్లు వాడబడింది. ఆ పదం మొదటి మూడు అధ్యాయాల్లో 19 సార్లు వాడబడింది. తర్వాత పంతొమ్మిదవ అధ్యాయంలో సంఘం, వధువులా యేసుతో కనిపిస్తుంది. ఆ తర్వాత 22:16 వరకు సంఘం

అనే పదం వాడబడలేదు. 4-18 అధ్యాయాల మధ్య సంఘమనే పేరు వాడబడలేదు. ఇది, ఈ లోకంలో శోధనకాలంలో ప్రభువుతో, పరలోకంలో ప్రభువు కలుసుకున్నదనే సంగతిని మనకు సూచిస్తున్నది.

**ఆంకర్ బర్గ్:** ప్రజలారా, బైబిలును లోతుగా పరిశీలిస్తూ ప్రకటన గ్రంధాన్ని అధ్యయనం చేయాలని ప్రశ్నిస్తున్న ప్రజలను గురించి నేను ఆలోచిస్తున్నాను. అనగా ప్రకటన గ్రంధాన్ని ఏవిధంగా అధ్యయనం చేయాలనే విషయంపై, బైబిలు పండితులు తెలిపిన నాలుగైదు ప్రదానంశాల్ని చెబుతున్నాను త్వరత్వరగా ఈ అంశాన్ని చర్చిద్దాం. ప్రజలు ఎవ్వరూ పొరపాటుపడ కూడదు. ఆ అంశాలను గురించి ప్రజలు సులభంగా అర్ధం చేసుకునేలా వివరించండి.

**హిండ్సస్:** జాన్, ఇక్కడ మొదట సిద్ధాంతం, పీటరిస్టు సిద్ధాంతం ప్రకటన గ్రంధంలో వ్రాయబడినదంతా మునుపే జరిగిపోయిందని, లేక దానిలో ఎక్కువ భాగం జరిగిపోయిందని ఈ సిద్ధాంతం చెబుతున్నది. క్రీ. శ. 70 లో రోమనులు యెరూషలేమును కాల్చివేసిన సంగతులే, ప్రకటనలో ఉన్నాయని ఇది చెబుతున్నది. ఐతే ఈ సిద్ధాంతం ప్రకటన గ్రంధానికి అనుగుణ్యంగా లేక పోవడమే దీన్లోని పెద్ద సమస్య. మన ప్రకటనలోని బాబిలోనును యెరూషలేముగా మార్చాలి, రెండవ రాకడలో వచ్చిన యేసు క్రీస్తు, దేవుని రాజ్యాన్ని భూమికి తీసుకువచ్చే తన ప్రవచనం నెరవేరేందుకు యెరూషలేమును కూల్చివేయమని రోమనులను ప్రోత్సహించాలి. అలా జరగదు కదా!

**ఆంకర్ బర్గ్:** ఔను, రెండు ఇతర అభిప్రాయాలు, చరిత్రాభి ప్రాయం, ఆదర్శ అభిప్రాయం, మార్క్?

**హిట్చ్ కాక్:** ఇవన్నీ కాలంతో సంబంధం కలిగినవి. ఈ సంఘటనలు జరిగిన కాలాన్ని మనం ముఖ్యంగా గమనించాలి. క్రీస్తు మొదటి మరియు రెండవ రాకడకు మధ్య ఉన్న సంగతుల్ని ప్రకటన తెలుపుతున్నదని చరిత్రాభిప్రాయం వివరిస్తున్నది. కనుక, ఇది నిజంగా చాలా పెద్ద కాలం. ఈ మొత్తం కాలంలోని సంగతుల వివరణ. ఐతే, చరిత్రాభిప్రాయంలోని సమస్య ఏమనగా ప్రజలు జీవించినకాలాన్ని బట్టి ఈ సంఘటనలకు

వేర్వేరు అర్థాల్ని చెబుతున్నారు. ఇప్పుడు ఒక వివరణనిచ్చి, కొన్ని శతాబ్దం తర్వాత మరొక వివరణనిస్తున్నారు. ఒకే వివరనపైన ప్రజలు నిలబడటంలేదు.

మరొక అధిప్రాయం, పలువురికి వచ్చిన ఈ అభిప్రాయాన్ని ఆదర్శాభిప్రాయమన్నారు. దీనికి కాలపరమితి లేదు. నిజమైన ప్రజల్ని, సంఘటనల్ని గురించి ప్రకటన చెప్పడం లేదనే అభిప్రాయం. ఇదంతా ఆత్మకు సంభదించిన వివరణ ముఖ్యంగా, సంఘానికి ఈ లోకానికి జరుగుతున్న పోరాటం గురించి ఇది చెబుతున్నది. ఐతే, ఈ సిద్ధాంతంలోని సమస్య ఏమంటే, దీన్లోని చిహ్నాలకు స్పష్టమైన అర్థం ఇవ్వబడలేదు. ప్రకటన మొదటి అధ్యాయాన్ని చూస్తే, ఆ ఏడు దీప స్తంభాలు ఏడు సంఘములని యేసు చెబుతున్నాడు. ఆ ఏడు నక్షత్రాలు ఏడు సంఘములకు దూతలు. కనుక యేసు క్రీస్తే స్వయంగా, ప్రకటనలోని చిహ్నాలకు కచ్చితమైన అర్థమున్నదన్నాడు. ఆ అర్థం అక్కడే వ్రాయబడింది. అవి దేనికి ప్రతీకలో తెలుస్తున్నది. కనుక ఆదర్శాభిప్రాయంలోని బలహీనత ఇది.

**ఆంకర్ బర్గ్:** ఔను, రూన్, భవిష్యత్ సిద్ధాంతాన్ని చూద్దాం. వివరించండి.

**రోడేస్:** ప్రకటన గ్రంధంలో అధిక భాగం భవిష్యత్తును ప్రవచన భవిష్యత్తును, తెలుపుతున్నందున, దీనిని భవిష్యత్ సిద్ధాంతమంటున్నాం. నేను 4-22 ఆధ్యాయాలను గురించి గురించి చెబుతున్నాను. ఆ సెమినార్ సంఘాలు గతించాయి, ఐతే నాలుగవ అధ్యాయం నుండి భవిష్యత్తును గురించిన అనేక సంగతులున్నాయి. అధ్యాయాలు నాలుగు నుండి, 18 వరకు శ్రమకాలం, 19 అధ్యాయం క్రీస్తు రెండవ రాకడను వివరిస్తున్నది. ఇరవైయ్యవ అధ్యాయం వెయ్యేళ్ళపాలన, మహా ధవళ సింహాసన తీర్పు గురించి చెబుతున్నది. తర్వాత నిత్యరాజ్యం 21 - 22 అద్యాయాల్లో చర్చించబడింది.

అనేక కారణాల్ని బట్టి ఇది భవిష్యత్ సిద్ధాంతమేననుకుంటున్నాను మొదటిది, ప్రకటన 1:19, నీవు జరిగిన వాటిని, వర్తమానాన్ని భవిష్యత్తును గురించి వ్రాయమన్నది. ఔనా? నాలుగవ అధ్యాయంనుండి భవిష్యత్

వివరాలున్నాయి ప్రకటన గ్రంథం ప్రవచనమని 1:3 లో వ్రాయబడింది. భావిష్యత్తునిది సూచిస్తున్నదని ఈ వచనం తెలుపుతున్నది.

**ఆంకర్ బర్గ్:** ఔను, దీన్నంగీకరించకుంటే, దీన్ని చెప్పిన యేసును మీరు వ్యతిరేకిస్తున్నారన్న మాట.

**రోడేస్:** ఇది పూర్తిగా వాస్తవ చిహ్నలకు, సూచనలకు సంబంధించిన ఇతర సిద్ధాంతాలను గురించి చర్చించినపుడు, ఈ భవిష్యత్ వివరణలో నిజమైన ప్రజలు, సంఘటనలు ఉన్నాయని గుర్తించాలి. ఇద్దరు ప్రవక్తలున్నారు. ఒక లక్షానలబైనాలుగు వేలమంది సువార్తికులు, అంత్య క్రీస్తు ఉన్నాడు. అబద్ధ ప్రవక్త, లెక్కకు మించిన విశ్వాసులున్నారు. ఇవన్ని తీర్పు తీర్చబడటం వంటి వాస్తవాలు ఇదంతా భవిష్యత్తు.

**ఆంకర్ బర్గ్:** సరే, మార్క్, ప్రజలు అడిగే ఒక ముఖ్యమైన ప్రశ్న ఏమనగా, మనం పరలోకంలో దేవుని చూడగలమా?

**హిట్చ్ కాక్:** చూడండి, మనం దేవుని చూడమని తెలిపే వచనాలు అనేకమైనవి బైబిలులో ఉన్నాయి గనుక మనం ఎన్నడు ప్రభువును చూడమని, చూడలేమని పలువురు చెప్పారు. నిర్గమ 33:20, నీవు నా ముఖమును చూడలేవు. ఎవడును నన్ను చూచి బ్రదకడు. మొదటి తిమోతి 6:15-16, ఆయన సమీపింపరాని తేజస్సుతో వసించుచు అమరత్వం కలిగియున్నాడు, ఎవడును ఆయనను చూడలేదు, ఎవడును చూడనేరడు.

ఇక్కడ ఒక సమస్య వస్తున్నది. ఇప్పుడు ప్రకటన 4:2 ను చూస్తే, యోహాను ఆత్మ పూర్ణుడై, పరలోకంలో ఒక సింహాసనాన్ని దానిపై నున్న ఒకనిని చూశాడు. ఈ వచనం దేవుని గురించే చెబుతున్నది. ఎందుకంటే, తర్వాతి అధ్యాయంలో యేసు దేవుని వద్దకు వచ్చి ఆయన చేతిలోని గ్రంథాన్ని తీసుకుంటాడు. కనుక యోహాను దేవుని చూచాడని గ్రహించాలి దేవుడు మహా తేజస్సుతో ప్రకాశిస్తున్నాడని ఇక్కడ వాక్యం

తెలుపుతున్నది. కనుక మనం లోకంలో మహిమ లేని స్థితిలో ఉండగా, దేవుని ప్రకాశాన్ని చూసిన వారెవ్వరు బ్రతికి ఉండలేరు. ఐతే మనం మహిమ శరీరాలతో పరలోకంలో ఉన్నప్పుడు పరలోక సింహాసనంపై కూర్చున్న దేవుని మనం చూడగలుగుతాము. దేవుడు సర్వాంతర్యామి, అన్నిచోట్లా ఉన్నవాడు. ఐతే స్థానికంగా ఉండగలడు. దేవుడొక సింహాసనంపై పరలోకంలో ఉన్నాడు. మనం మహిమ శరీరాలతో, పరిపూర్ణులముగా పరలోకంలో ఉన్నప్పుడు పరలోక సంహాసనంపైనున్న దేవుని చూడగలమని అనుకుంటాను.

**ఆంకర్ బర్గ్:** ఔను, మనం కొత్త ఆకాశం, క్రొత్త భూమిని గురించి మాట్లాడు తున్నప్పుడు, దేవుడు మనకు దేవుడై ఉంటాడని ఆయనను చూచి ఆయనతో మాట్లాడి ఆయనతో నడుస్తామని వాక్యమున్నది. ఐనా-ఎడ్ ఇక్కడొక ముఖ్యాంశమున్నది. మనకందరిని, “మీరు ఒక రోజున పరలోకంలో ప్రభువును నేరుగా చూస్తామని తలుస్తున్నారా?” అని అడిగా మనుకోండి “నేను పరలోకం వెళ్తాననుకోను.ఐతే వెళ్ళాలనే ఆశ ఉంది” అంటారు. ఎలా పరలోకం వెళ్తారు? తప్పక వెళ్ళాలంటే ఏంచెయ్యాలి?

**హిండ్సన్:** బైబిల్లోని ఆహ్వానం స్పష్టంగానే ఉన్నది. “ప్రభువు నామమున ప్రార్థించువాడు రక్షణ పొందును”, ‘నా వద్దకు రండి, అంటూ యేసు సదా పిలుస్తున్నాడు దేవుడు మీతో వ్యక్తిగత సంబంధంలోకి వచ్చి మమ్ములను రక్షించి, దైవాత్మ మీ జీవితంలో నివసించేలా, మీ మృత ఆత్మను దైవాత్మ ద్వారా, సజీవంగా మార్చివెయ్యాలని ఆశిస్తున్నాడు. మీరు నూతనమవుతారు దేవునితో కలిసి ఉండగలరు. దేవుడున్నంత వరకు మీరు జీవిస్తారు, ఎందుకంటే అప్పట్నుంచి దేవుడు మీలోనే ఉంటారు.

ఇది బైబిలు స్వయంగా అందిస్తున్న ఆహ్వానం. ఇది ప్రకటన గ్రంధం స్వయంగా మనకు అందిస్తున్న ఆహ్వానం మనం ప్రకటన గ్రంధం చివరి భాగానికి వచ్చినపుడు, ప్రభవు ‘రమ్ము’ అంటున్నాడు. ఆత్మయు, పెండ్లి కుమార్తెయు రమ్ము అంటున్నారు.

నేను నేరుగా దేవుని చూస్తానా? ప్రకటన గ్రంథం నీవు తప్పక చూస్తావంటున్నది. నీవు అక్షరాలా రాజు ముందు నిల్చుంటావు. దేవుని చూస్తావా అనే ప్రశ్నకు, చూస్తానని ఆశిస్తున్నాను, చూసేందుకు ప్రయత్నిస్తున్నానని కాక, తప్పక చూస్తాననగలగాలి, నీ పాపాల కోసం దేవుడు, యేసును సిలువకు పంపించి ఎంతో సహాయపడ్డాడు. పాపం లేని దేవుని కుమారుడు, సిలువపై నీ పాప భారాన్ని మోసి, నీకు నిత్య జీవమిచ్చేందుకు మృతుల్లోంచి లేచాడు. నీకోసం తాను చేసిన పనిని విశ్వాసంచ మంటున్నాడు. యేసు నీ కోసం చేసిన పనిని బట్టు నీవు పరలోకంలో దేవని చూడగలవు.

**ఆంకర్ బర్గ్:** అద్భుతం, ప్రజలారా! మీరు పని చెయ్యకపోతే వెంటనే చెయ్యండి. ఇప్పుడే సమయం కేటాయించి మీకు ప్రభువుగా రక్షకునిగా రమ్మని, మీ పాపాలను క్షమించి, మిమ్ముల‌ను అంగీకరించమని, దేవుని ఎదుట వెంటనే ప్రార్థిచండి.

సరే, వచ్చేవారం, పరలోకంలో ఉత్పన్నమౌతున్న ఒక సమస్యను చర్చిద్దాం, దేవుని చేతిలో ముద్రలు వేసి యున్న గ్రంథ మున్నది. ఐతే ఆ ముద్రలు తీసి ఆ గ్రంథమును విప్పువాడెవాడును లేడు అప్పుడు, దానిని విప్పగల ఒకే ఒక వ్యక్తిని యోహాను చేశాడు ఆ ముద్రలను తీసి గ్రంథాన్ని విప్పిన తర్వాత ఏంజరగబోతుంది మనం వచ్చేవారం చూడబోతున్నాం ఆ తర్వాత ఈ లోకానికి జరగబోయే తీర్పులున్నాయి. కనుక వచ్చేవారం తప్పక చూడండి.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రాముల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ **8977**

చట్టనూగా**, TN 37414** అమెరికా.

మా వెబ్ సైట్**: JAshow.org**